# KRISHNA UNIVERSITY

# MACHILIPATNAM

B.A. / B. Sc. / B. Com. /B.B.A. / B.C.A Degree

Telugu Model Paper 2020 – 2021

Semester – 1

No. of Hours per week : 4

No. of Credits : 3

Max. Marks :100

External :75

Internal : 25

## PART – A

**I. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థము వ్రాయండి** **8 మా**

అ) బహుధనధాన్యసంగ్రహము బాణశరాసనయోధవీరసం
గ్రహము నిరంతరాంతరుదకంబులు ఘాసర సేంధనౌఘసం
గ్రహము ననేకయంత్రములుఁ గల్గి యసాధ్యము లై ద్విషద్భయా
వహు లగుచుండ నొప్పునె భవత్పరిరక్ష్యము లైనదుర్గముల్

ఆ) రాజగృహంబుకంటె నభిరామముగా నిలు గట్టఁ గూడ దే
యోజ నృపాలుఁ డాకృతికి నొ ప్పగువేషము లాచరించు నే
యోజ విహారముల్ సలుప నుల్లమునం గడువేడ్క సేయు నే
యోజ విదగ్ధుఁ డై పలుకు నొడ్డులకుం దగ దట్లు చేయఁగన్

**II. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి పాదభంగము లేకుండా పూరించండి** **3 మా**

అ) హరిమర్ధింతుమొ ? ...... .... రౌద్రాకృతిన్

ఆ) ఎత్తితి శంకరాచల .... మేటికీర్తులన్

**III. ఈ క్రింది వానిలో నాల్గింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి** **4 X 3 =12**

1. ఋణములిత్తె యుత్తమ బుద్ధిన్
2. శత్రునైనను సంగర రంగమునఁగాతె శరణంబనిన
3. న్విశ్వము నిప్పుడ సంహరించెదన్
4. చెప్పంగ వలయుఁ దగియెడు బుద్ధుల్
5. పారిపోనిచ్చిన బ్రదుకుదుమయ్య
6. రాముడేరీతి లంకకు రాగలండు

IV. ఈ క్రింది ప్రశ్నలలో నాల్గింటికి సంగ్రహంగా సమాధానాలు వ్రాయండి

**4 X 3 = 12**

1. రాజులు చేయకూడని దోషాలు తెలపండి
2. ఉద్యోగులపట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెలపండి
3. కోపంతో ఉన్న పరమేశ్వరునితో గణాధిపతులు ఏమని చెప్పారు ?
4. ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశము ఎందుకు చేశాడు ?
5. పారిపోతున్న తన సైన్యమునకు నరసింహరాజు చెప్పిన ధైర్య వచనములేవి ?
6. తనను నిందించిన సీతను రావణుడు బెదిరించిన విధమెట్టిది ?

V. ఈ క్రింది వ్యాస ప్రశ్నలలో మూడింటికి సమగ్రంగా సమాధానాలు వ్రాయండి

**3 X 8 = 24**

1. దక్షయజ్ఞం పాశ్యభాగ కథను వ్రాయండి
2. నారదుడు ధర్మరాజునకు చెప్పిన రాజనీతిని సంగ్రహంగా తెలపండి
3. దక్షయజ్ఞం ఆధారంగా నన్నెచోడుని కవితావైభవాన్ని తెలపండి
4. ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి
5. పలనాటి యుద్ధంలో బాలచంద్రుని యుద్ధకౌశలాన్ని వర్ణించండి
6. సీతారావణ సంవాదాన్ని సంగ్రహంగా రాయండి

VI. అ) ఈ క్రింది వానిలో నాల్గింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి

**4 X 1 = 4**

1. దేవోత్తములు
2. ఎచ్చోట
3. ఫణీంద్రుడు
4. ఇట్లనిరి
5. కాలాగ్ని
6. కూరగాయలు

ఆ). విగ్రహవాక్యములు నాల్గింటికి వ్రాసి, అవి ఏ సమాసములో గుర్తించండి

**4 X 1 = 4**

1. ధర్మార్థకామములు
2. త్రిలోకములు
3. అనేకము
4. రాజగృహము
5. వీరధర్మము
6. వికృతవేషము

**ఇ). క్రింది పద్యములలో ఒక పద్యంలో గల అలంకారాన్ని గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి** 1 x 4 =4

1) లోకాలోకములో గల
చీకటి యెల్ల నొకపొడవు సేకొనియెనా నా
నాకాశ మడరి వచ్చె మ
హాకాళి మహాభయంకరాకారముతోన్

2) బాలుడు కోపంబు ప్రకటంబు గాగ
కొదమ సింగము భంగి కుప్పించి యెగిరి

**ఈ) ఈ క్రింది పద్యపాదాలలో ఒకదానికి గణవిభజన చేసి, యతిని గుర్తించి. అది .ఏ పద్యమో తెల్పండి** 1 x 4 =4

1) దనుజవిభుండు వోయె నిజధామముఁ జేర సతీసమేతుడై

2) వహ్ని జిహ్వ రెండు ప్రయ్యలుగాఁ గోసి
. పరిజనముల నేలపాలు చేసి